మదనపల్లె మార్కెట్‌లో భారీగా తగ్గిన టమోటా ధరలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో టమోటా ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. గత నెల 30న మార్కెట్ చరిత్రలోనే కిలో టమోటా అత్యధికంగా రూ.196 పలికిన సంగతి తెలిసిందే. బుధవారం వరకు అత్యధికంగా కిలో టమోటా రూ.100 వరకు ఉంది. గురువారం ఈ ధరలు ఒక్కసారిగా తగ్గాయి. ఇవాళ ఎ గ్రేడ్ కిలో టమోటా రూ.50 నుంచి రూ.64 వరకు, బి గ్రేడ్ రూ.36 నుంచి రూ.48 వరకు ఉంది. సగటున కిలో టమోటా రూ.44 నుంచి రూ.60తో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి అభిలాష్ తెలిపారు.

ఉద్యమాలతోనే హక్కుల సాధన : యుటిఎఫ్

జెండాను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్ తెలిపారు. యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రబల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ పైనేని వెంకటరత్నం, దాసరి రామిరెడ్డి లాంటి సీనియర్ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు ఉపాధ్యాయులు హక్కులు అనుభవిస్తున్నారని తెలియజేశారు. వారి స్ఫూర్తితో రాబోవు రోజులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీ సాధించే వరకూ ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సంఘం ఇచ్చే పిలుపును అందుకుని ఉపాధ్యాయులందరూ ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు, జిల్లా కార్యదర్శి రమణయ్య, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి శివయ్య, గౌరవ అధ్యక్షులు కమలకంట్ల పాపయ్య, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రావు, కె.వీరయ్య, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీలేరు: ఉపాధ్యాయులు, పాఠశాలలు, సామాజిక న్యాయం కోసం పాటుపడే సంఘం యుటిఎఫ్ అని సీనియర్ నాయకులు సదాశివరెడ్డి తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీలేరు డివిజన్ కార్యాలయం వద్ద నాయకులు యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘం 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలు చేసిందనే కాకుండా, ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలను కల్పించడం జరిగిందని సామాజికంగా జరిగే కార్యక్రమాల్లో కూడా పాల్గొని, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ఉంటుందని తెలియజేశారు. పాలకులు ఎన్ని ఇబ్బందులు కల్పించినా ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎనలేని సేవలందించి, రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘంలో మేటిగా ఉందని మరో నాయకుడు రాధాకృష్ణ పేర్కొన్నారు. సంఘం కార్యకలాపాల్లో నాయకత్వం చురుకుగా పాల్గొని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని, సమస్య పరిష్కారానికి మార్గాలు చూపాలని అన్నమయ్య జిల్లా నాయకులు శివారెడ్డి, అక్తర బాషా, చంద్రశేఖర్, రమేష్ రెడ్డి, చంగల్ రాయులు, మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పీలేరు, కె.వి పల్లి, రొంపిచర్ల, పులిచర్ల, ఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే వంద శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలని అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాల నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. ఓటర్ల తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. పలు అంశాలపై అందుకు సంబంధించిన కార్యాచరణపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓలు, ఎఇఆర్ఓలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సిలపై, గ్రీవెన్స్‌ల పరిష్కారాల గురించి వివరించారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితాను తయారీలో ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అధికారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ

సైన్స్ ల్యాబ్‌లను సమర్థవంతంగా నిర్వహించండి

- జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

సైన్స్ ప్రయోగశాలలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం ఆదేశాల మేరకు పీలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్‌స్పైర్ మనాక్, సైన్స్ లాబ్‌ల పనితీరు మెరుగు పరచుకోడానికి పునశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి కూడా మూడు నామినేషన్లు, ఉన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు ఆగస్టు 31వ తేదీ లోపు ఆన్లైన్లో సమర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలోనూ ప్రాజెక్టు కాంపిటేషన్ నిర్వహించి, మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి, సబ్మిట్ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోని సైన్స్ ల్యాబ్ లను సమస్తవంతంగా నిర్వహించే బాధ్యత సైన్సు ఉపాధ్యాయులదేనని ఆయన చెప్పారు. తరగతి గదిలో, ప్రయోగశాలలో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యార్థులలో సైన్స్ దృక్పథాన్ని పెంపొందించాలని కోరారు. కాంప్లెక్స్ మీటింగులలో కూడా సైన్స్ ప్రయోగాలు నిర్వహించి తద్వారా ఉపాధ్యాయులందరిలో ప్రయోగ నిర్వహణ మెలకువలను పెంపొందింపజేయాలన్నారు. మండల విద్యాశాఖాధికారి లోకేశ్వర్‌రెడ్డి, ఎంఇఒ- 2 పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల అన్వేషణాత్మకమైన ఆలోచనలను ప్రతి ఉపాధ్యాయుడూ ప్రోత్సహించాలని పేర్కొన్నారు. నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారంగా విద్యార్థి ఆలోచన నుండి పుట్టుకొచ్చే ప్రాజెక్టులను ఇన్స్పైర్ మనాక్ కు నామినేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ తప్పనిసరి ప్రాజెక్టులను నామినేట్ చేయాలని కోరారు. విద్యార్థులను వ్యవస్థాపకులుగా మార్చే శక్తి సామర్థ్యాలు సైన్స్ ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. భారత శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనాక అవార్డుల కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనేటట్లు చూడాలన్నారు.2019-20 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఇన్స్పైర్ మనాక అవార్డుల కార్యక్రమములో పీలేరు మండలంలోని జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని, అదే స్ఫూర్తితో తిరిగి ఆ స్థాయికి విద్యార్థులు చేరేటట్లు సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పౌజియా బేగం, ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కన్వీనర్ రవీంద్రారెడ్డి, రిసోర్స్ పర్సన్ లక్ష్మి నరసింహ శాస్త్రి, స్థానిక పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు విజయ కుమారి, జానంసుజాత, శ్రీకళ, సౌజన్య, వాల్మీకిపురం, పీలేరు, కలికిరి, కంభంవారిపల్లి, కలకడ మండలాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం : ఎస్ఎఫ్ఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని తెలిపారు. విద్యా రంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎస్ఎఫ్ఐ జండాతోనే పోరాటం చేయాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని విద్య రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైతుందని పేర్కొన్నారు. జిల్లాలో యూనివర్శిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో రెగ్యూలర్ అధ్యాపకులు లేరని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మూడేళ్ల నుండి పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని మండి పడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జీతాలు ఎనాడైనా పెండింగ్‌లో ఒక్కనెలైనా ఉన్నాయా అని నిలదీశారు. పౌష్టికాహారం లేక వసతిగృహాలలో, కెజిబిలలో, గురుకులాలో చదివే విద్యార్థినిలకు తీవ్రంగా రక్తహీన సమస్యలతో భాధపడుతున్నారని, నాణ్యమైన మెనూ ఇవ్వడం లేదని, నెలల తరబడి మెస్ ఛార్జీలు, బిల్లులు విడుదల చేయలేదని తక్షణమే మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక నూతన జాతీయ విద్యావిధానం అమలు చేయకుండా ప్రభుత్వం నిర్ణయం చేయాలని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటిపైన భవిష్యత్తులో పోరాటాలకు విద్యార్థుల్లో ఐక్యం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, సునీల్ నాయక్, చందు, సోను నాయక్, గణేష్, చెన్నకేశవ, రాములు, సతీష్, ఇమ్రాన్, సేసి కుమార్, మహేష్ పాల్గొన్నారు.

పోలీసులపై టిడిపి నాయకుల దాడులు అమానుషం : వైసిపి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరులలో బందోబస్తు విధుల నిర్వహణలో ఉన్న పోలీసులపై టిడిపి గూండాలు దాడులకు పాల్పడడం అమానుషమని వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ముదివేడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కేశవ టిడిపి గూండాల దాడిలో గాయపడి స్వస్థలమైన వాల్మీకిపురం మండలం శివపురంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వాల్మీకిపురం వైసిపి నాయకులు గురువారం శివపురంలోని కానిస్టేబుల్ కేశవ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ కేశవ ఆరోగ్య పరిస్థితిని విచారించి, దాడి ఘటనను ఖండించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీసులపైనే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తన పార్టీ శ్రేణులను దాడులకు ఉసిగొల్పడం శోచనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన నేత ఇలాంటి దురాగతాలకు ఊతమివ్వడం ఆయన నీచమైన, దిగజారుడు బుద్ధులకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రం సహా తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో టిడిపి అధినేత చంద్రబాబు ఫ్రస్టేషన్‌కు గురై నీతి బాహ్యమైన రాజకీయాలకు దిగజారారని, టిడిపి గుండాల దాడులలో గాయపడిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు శ్రీధర్ రాయల్, నీళ్ల భాస్కర్, మదన్మోహన్ రెడ్డి, రవి, రెడ్డప్ప రెడ్డి, సాధిక్, షాహిద్, రమణ, ఆషర్ పాల్గొన్నారు.

గాయపడిన కానిస్టేబుల్ కేశవను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

నెలాఖరులోగా రీసర్వే పక్రియ పూర్తి

రాయచోటి: జిల్లాలో రెండవ దశ రీసర్వే ప్రక్రియను ఆగస్టు 31వ తేదీ లోపు పూర్తి చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజధాని అమరావతి సిసిఎల్ఎ కార్యాలయం నుండి విసి ద్వారా రీసర్వే, సర్వే రాళ్ల నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్, సిసిఎల్ఎ అదనపు ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ విసి నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయారాజ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో భాగంగా రెండవ దశ రీసర్వే ప్రక్రియను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యం మేరకు హద్దు రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి అన్నారు. విసి అనంతరం కలెక్టర్ సంబందిత అధికారులతో కలెక్టర్ గిరీష మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశ రీ సర్వే పక్రియలో భాగంగా 43 గ్రామాలకు గాను 27 గ్రామాలలో పూర్తయిందని, మిగిలిన గ్రామాలలో నెలాఖరులోపు రీసర్వే పూర్తి చేయాలని తెలిపారు. మొదటి దశ సర్వే రాళ్ల నాటే ప్రక్రియ 73 గ్రామాలలో పూర్తయిందని, రెండవ దశలో సర్వే రాళ్ల నాటే ప్రక్రియకు సంబంధించి 43 గ్రామాలకు గాను 7 గ్రామాలలో పూర్తి కాగా మిగిలిన గ్రామాలలో సెప్టెంబర్ 10లోగా సర్వే రాళ్ల నాటే ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం ఆర్‌డిఒ తన ఛాంబర్‌లో అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పటిలా అధికారుల సమన్వయంతో గత ఏడాది జరిగిన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత ఘనంగా నిర్వహిం చాల న్నారు. ఆర్‌డిఒ కార్యాలయ ప్రాంగణంతో పాటు పరిసరాలలో జండా అలంకరణలు, సాంస్కృతిక వేడుకలు, సేవా అవార్డుల ప్రదానం వంటి బాధ్య తలు అధికారులు సమన్వయంతో నిర్వహించేలా సంసిద్ధులు కావాలన్నారు. ఉదయం పతాకావిష్కరణ, గాడ్‌ఆఫ్‌హానర్, ప్రధాన ప్రసంగం ముగిసిన అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కలాశాలల విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శిస్తారన్నారు. మధ్యాహ్నానికి వేడుకలు పూర్తిచే యాలని నిర్దేశించారు. విద్యార్థులకు శ్రమ కలిగించక తాగునీరు, నీడకై షామి యానా ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బం ది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వారాహి యాత్రకు ఆంక్షలు సరికాదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విశాఖపట్నంలో జరగబోయే జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు ఆంక్షలు విధించడం, అడ్డుకోవాలని చూస్తే రాష్ట్ర అగ్నిగుండం అవుతుందని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబు, కొడాలి నాని, రోజా, అమరనాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, చిరంజీవి విమర్శించే స్థాయి మీది కాదని, చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఎంతో సహనంతో ఉన్నా అనవసరంగా రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని సూచించారు. పవన్ కల్యాణ్‌తో పెట్టుకోవడం ప్రభుత్వ పతనానికి నాందన్నారు. సమావేశంలో వీర మహిళలు మల్లిక, సునీత, శోభ, రూప, శ్రీనాథ్, రమణ, అప్సర్, సల్మాన్, దేవ, లక్ష్మీపతి, ప్రశాంత్, పవన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మహేష్

మణిపూర్‌లో మారణహోమాన్ని అరికట్టండి

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.అల్లా బకాష్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైల్వేకోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గోసాల దేవి, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ వలీ, పాస్టర్ నిరంజన్ ప్రభాల్ దేవదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటన భారతదేశంలోని సమాజం సిగ్గుతో తలదించుకునేల చేసిందన్నారు. ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. స్త్రీని దేవతగా పూజించే మన భారత దేశంలో భారతమాత ఒడిలో నలిపోతున్న అక్కాచెల్లెళ్ళు ఎందరో ఉన్నారు. స్త్రీ మూర్తి కి జరిగే అన్యాయం 72 రోజుల తర్వాత కళ్ళు తెరిచిన ప్రధాని మోడి మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి అన్నారు. ఒక మహిళను నడిరోడ్డులో నగ్నంగా ఊరేగించడం అమానుషమైన చర్యని, దుశ్చర్యలకు పాల్పడిన సైకో వెధవలను నడిరోడ్డులో ఉరి తీయాలన్నారు. మణిపూర్ ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా చూడాలని, మహిళలకు ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఎన్.శాంతయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా సెక్రెటరీ యహియా భాష, జిల్లా ఆర్టిఐ చైర్మన్ అమీర్, మహిళా అధ్యక్షులు రమణమ్మ, జె.సువార్త, సుమతి, అబ్రహం, ఉబేదుల్లా, వసీం, జగన్ యాదవ్ పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్‌యుబిని పూర్తి చేయాలని ఆర్‌డిఒకు వినతి

ఆర్‌డిఒకు వినతి పత్రం సమర్పిస్తున్న రవికుమార్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) వెంటనే పూర్తి చేయాలని కోరుతూ గురువారం ఆర్‌యుబి సాధన సమితి ప్రతినిధి చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైల్వేశాఖకు సంబంధించి అర్.యూ.బి పనులు ఆరేళ్ల క్రితమే పూర్తి అయ్యాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వానికి సంబందించి చేపట్టాల్సిన పనులు చేపట్టకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రైల్వేస్టేషన్‌కు అవతలి వైపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలు, కేంద్రీయ విద్యాలయం, ఎస్సీ, బీసి హాస్టళ్లు ఉన్నాయని, అందువల్ల విద్యార్థులు సైకిళ్లపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద రాక పోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై వాహనాలు అతివేగంగా వెలుతున్నందున పలుమార్లు విద్యార్థులు ప్రమాదాల భారిన కూడా పడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. హిందు, ముస్లింలకు సంబంధించిన శ్మశాన వాటికలు రైల్వేస్టేషన్ అవతలి వైపు ఉన్నాయన్నారు. అందువల్ల బలిజపల్లెరోడ్డు, గంగిరెడ్డిపాలెం, అర్ఎస్ రోడ్డు ప్రాంతాలకు చెందిన ఎవరైనా చనిపోతే ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా తీసుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఒకటిన్నర కిలోమీటరు దూరం మృతదేహాన్ని తీసుకు వెళ్లాల్సి వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఆర్‌యుబి పూర్తయితే ఆ ప్రాంతంలోని చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగు పడతాయని తెలిపారు. విద్యార్థులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆర్‌యుబి పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకుంటే ఆర్‌యుబి సాధించుకునేందుకు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శిగా చంద్రకళ

ప్రజాశక్తి-రాయచోటి

రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా బంగ్రెడ్డి చంద్రకళ, కార్యనిర్వాహక కార్యదర్శిగా సిద్ధక్క స్వాతిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నందుకుగాను తయ సేవలను గుర్తించిన పార్టీ ఈ పదవులను ఇచ్చిందని పేర్కొన్నారు. మహిళా విభాగంలో కీలకమైన బాధ్యతలు అప్పగించడంపై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో మహిళల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయమన్నారు. తమకు పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని ఎంఇఒ నాగసుబ్బరాయుడు, రిటైర్డ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ టి.హరీంద్రనాథ్ శర్మ, ప్రెస్ క్లబ్ సెక్రటరీ ఎన్.చంద్ర తెలిపారు. గురువారం తంబళ్లపల్లి మండలం బెల్లారివారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ హెచ్ఎమ్ జీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై దాతలు గార్ల జయశ్రీ, గార్ల గోపాలకృష్ణ అందజేసిన విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని, బాగా చదివి అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండే సేవభావం అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధనమోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్య సామగ్రి పంపిణీ చేస్తున్న దాతలు

ఊరేగింపునకు పీర్లను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

కనుల పండువగా పీర్ల ఊరేగింపు

- పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని తుమ్మలకుంటలో పీర్ల పండగ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం తుమ్మలకుంట, తుమ్మల కుంటవారిపల్లెలో పీర్ల ఊరేగింపు కార్యక్రమం కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగారి రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని కులాల వారు ఈ పీర్ల పండుగను సోదర భావంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటడం విశేషం అన్నారు.ముఖ్యంగా పీర్ల వద్ద భక్తులు మొక్కులు మొక్కుకొని,అవి నెరవేరిన అనంతరం తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ అన్నారు.అదేవిధంగా ఈ నెల 12న రాత్రి 7 గంటల నుంచి అన్నదానం, 13న పీర్ల జల్లి అనంతరం 2 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునన్నారు. చివరి రోజైన 15వ తేదీ మంగళవారం మున్నాల్ శాస్త్రంతో పీర్ల పండగ ముగుస్తుందన్నారు. ఈ పీర్ల పండుగను వీక్షించి మండలం నుంచే కాకుండా తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి పెద్దఎత్తున తరలివస్తున్నారు.

12న మారెమ్మ జాతర

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అరవపల్లెలో వెలసిన శ్రీ ముత్యమారెమ్మ జాతర ఈనెల 12 నుంచి మూడురోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సేలం చంద్రశేఖర్ మొదలియార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హిందూ, ముస్లింలు ఐక్యతతో కలిసి నిర్వహించే ముత్తు మారెమ్మ జాతర మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ వారి మధ్య సఖ్యతకు అద్దం పడుతుందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ జాతర మహోత్సవాలను రాయలసీమ నలుమూలల నుంచే కాక తమిళనాడు ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తుంటారని అన్నారు.జాతర మహోత్సవాల్లో భాగంగా 12న ఊరేగింపు, 13న జాతర, 14 న పాల పొంగళ్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న మస్తాన్ అహ్మద్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కలకడ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సాధించాలని పాఠశాల కమిటీ చైర్మన్ మస్తాన్‌అహ్మద్ తెలిపారు.గురువారం మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ ఉన్నతమైనదని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థులు టివిలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి విద్యపై మక్కువ పెంచుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ మల్లంగ్‌షావలి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మలేరియా నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ములకలచెరువు

ప్రజలు మలేరియా వ్యాధిన పడకుండా నివారించడమే వైద్యసిబ్బంది పనిచేయాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం పిటిఎం కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మలేరియా కేసుల వివరాల గురించి తెలుసు కున్నారు. నులిపురుగుల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరంఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధినివారణకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించేలా గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మలేరియా నివారణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు కార్యక్రమంలో వైద్యాధికారులు అభిలాష్ , శంకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికెల పనితీరు భేష్ : జెడి

ప్రజాశక్తి-ములకలచెరువు

ఆర్‌బికె సిబ్బందితో మాట్లాడుతున్న జెడి చంద్రనాయక్

ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాల్లోని రైతు భరోసా కేంద్రాల నిర్వహణ బాగుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వ్యవసాయాధికారిణి లీలా కుమారితో రెండు మండలాల్లోని రైతు భరోసా కేంద్రాలను సుడి గాలి పర్యటనతో తనిఖీలు చేపట్టారు. వేపూరికోట, బురకాయలకోట, ములకలచెరువు, దేవలచెరువు తంబళ్లపల్లి మండలంలోని గుండ్లపల్లి రైతుభరోసా కేంద్రాలలో ఎరువుల నిలువ, గత ఖరీఫ్ సీజన్లో విత్తన కాయల పంపిణీ పై ఆరా తీశారు. ప్రతి రైతు పీఎం కిసాన్, ఇకెవైసి చేయించాలని, 2023 ఆర్థిక ఏడాది ఖరీఫ్ వేరుశెనగ పంటకు కచ్చితంగా ఈ క్రాప్ బుకింగ్ చేయిం చాల న్నారు. పలు కారణా లతో వేరుశెనగ వేయని రైతులకు ఈ నెలాఖరుకు 80 శాతం సబ్సిడీతో ఉల వలు పంపిణీ చేస్తామని వాటిని రైతులకు పంపిణీ చేసి పంట వేసుకునేలా సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట అగ్రికల్చర్, హార్టి కల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్లు జయ రాముడు, రమీజా, రవీంద్ర నాయక్, కృష్ణ, సుగుణ, సోమశేఖర్, సుకుమార్, మహేశ్వరి, సర్పంచ్ మౌలాలి పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ : రాజంపేట

I. P.NO. 8 /2009

సింగిరి గంగాధర తండ్రి సుబ్బరామయ్య, బాలానగర్ రైల్వే కోడూరు టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా.

...Petitioner

వర్సెస్

6. చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం తండ్రి చలపతి, డోర్ నెంబర్: 7/187, బలిజవీధి రైల్వేకోడూరు టౌన్ & మండలం, అన్నమయ్య జిలా.
20. సి.యువరాజు తండ్రి సుబ్బరామరాజు , డోర్ నెంబర్. 8/138, బాలానగర్ రైల్వే కోడూరు టౌన్ మండలం అన్నమయ్య జిల్లా.
28.నగరిపాటి శ్రీనివాసులు తండ్రి పెద్ద వెంకటయ్య, డోర్ నెంబర్. 1/131, ఓబనపల్లి హరిజనవాడ, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
29.మురళీమోహన్ రాజు తండ్రి సుబ్బరాఘవరాజు, నానరాజుపోడు గ్రామం, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.

...Respondents 6, 20, 28, 29

పైన తెలిపిన పిటిషనరు తనను ఇన్సాల్వెంట్‌గా తీర్మానించమని పై కోర్టులో పై కేసులో రెస్పాండెంట్ అయిన మీపై పైన తెలిపిన ఐ.పి దాఖలు చేసి ఉన్నాడు. మీకు ఎలాంటి ఆక్షేపణలున్న ఎడల పై కోర్టులో 18-09-2023 తేదీన ఉదయం 10:30 నిమిషములకు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

జి. సురేంద్ర,

అడ్వకేట్, రాజంపేట.

పిల్లల ఆరోగ్యానికి నులి పురుగుల నివారణ తప్పనిసరి

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కస్తూరిబా గురుకుల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలను మింగించినట్లు ప్రిన్సిపల్ ఎం.శ్రావణి పేర్కొన్నారు. 1నుంచి 19 సంవత్సరాల గల పిల్లలకు పౌష్ఠిక ఆహారం లోపంతో బాధపడుతుంటే, మరి కొందరు నులి పురుగులు బారినపడి అనారో గ్యం పాలవుతున్నారు. కాబట్టి చిన్న వయసులోనే పిల్లలకు నులి పురు గులు నివారిస్తే తద్వారా పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని అన్నారు. **కలికిరి :** రక్తహీనత లేని భారత్ కోసం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లోకవర్ధన్ పిలుపు నిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మెయిన్‌స్కూల్ మెడికుర్తి పి.హెచ్.సి.పరిధిలోని పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం తర్వాత అల్బెండజోల్ 400మీ.గ్రా మాత్రలు మింగించారు. ఈ సంద ర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ రక్తహీనతలేని భారత్ కోసం సిబ్బంది అంతా కలిసి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. పాఠశాల వంట తయారు చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, వంటపాత్రలు శుభ్రంగా కడుక్కోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన పోషకా హారాన్ని, మోతాదులో పాఠశాల పిల్లలకు ఆహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మురాషా, పర్యవేక్షకులు సారమ్మ, ఉపాధ్యా యులు, ఎంఎల్‌హెచ్‌పి పావని, ఎఎన్ఎం మాధవి, ఆశాకార్యకర్తలు జ్యోతి, ఉపాధ్యా యులు ప్రసన్న, సూర్యకళ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** ఆల్బెండజోల్ మాత్రలతో విద్యార్థులలో రక్తహీనతను కలిగిస్తున్న నులిపురుగు నివారణ సాధ్యమ వుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. జాతీయ నులిపు రుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17వరకు ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తోందని తెలిపారు. అందులో భాగంగా గురువారం మండలంలోని 49 అంగన్వాడీ కేంద్రాలలో, 47 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, 6 ప్రాథమికోన్నత పాఠశాలలో, 6 ఉన్నత పాఠశాలలో, మోడల్‌స్కూలు, కెజిబివి పాఠశాల, కేశవరెడ్డి పాఠశాలలో, జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ నులి పురుగు మాత్రలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు, ఎంఇఒలు పద్మా వతి, నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు, సూపర్వైజర్ భాను లక్ష్మీదేవి, సిహెచ్ఒ మల్లిక, ఎంపిహెచ్ఇఒ రామచంద్ర, పిహెచ్ఎన్ సరోజ, ఏఎన్ ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు. **రాయచోటి :** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అని

కలికిరి : విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మింగిస్తున్న డాక్టర్ లోక్‌వర్ధన్

ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోజాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో నులిపు రుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఆశ కార్యకర్త లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు. **కలకడ :** నులిపురుగుల వ్యాధిని తరిమికొడదామని కలకడ ఎర్రకోటపల్లి వైద్యాధికారులు మల్లికార్జున, కిషోర్‌కుమార్ రెడ్డిలు తెలిపారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. **కలకడ:** మండలంలో నా భూమి..నా దేశం కార్యక్రమాన్ని మండలంలోని బాటవారిపల్లి, బాలయ్యా గారి పల్లి, కలకడ, కె.దొడ్డిపల్లి పంచాయతీలలో నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శిలాఫలకం ఆవిష్కరణ, ప్రతిజ్ఞ, వసుదకు వందనం, వీరులకు వందనం అనే కార్యక్రమాలు నిర్వహించి ప్రతి పౌరుడు స్వాతంత్ర భావాలను కలిగి అంకితభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో పీడీ ఎంసి మద్దిలేటి, ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒం పరమేశ్వర్ రెడ్డి, ఎపిఒ చెన్నకేశవులు, టెక్నికల్ అసిస్టెంట్ సమీం, కలకడ సర్పంచ్ పారీజన్ అలీ ఖాన్, మాజీ సర్పంచ్ జిలాని, ఉప సర్పంచ్ అక్రమ్, సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఎంపిటిసి సుజాత, సర్పంచ్, బాటవారిపల్లె సెక్రటరీ షబానాభాను, సెక్రటరీ పవన్‌కుమార్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండల ంలోని కోసువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయా ఆరోగ్య సిబ్బంది గురువారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలు, ఐటిఐ మాత్రలను పంపిణీ చేశామని వైద్య అధికారి మణికుమార్ తెలిపారు.

వీర జవాన్ల సేవలు స్ఫూర్తిదాయకం

కలికిరి : విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

భారతదేశ స్వాతంత్ర సమరంలో వీర జవాన్లు చేసిన త్యాగాలు మరువలేనివని, నేటి భారత పౌరులకు వారి త్యాగాలు స్ఫూర్తిదాయకమని ఎంపిపి నరసింహులు, ఎంపిడిఒ శేషగిరిరావు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఈ నెల 9నుంచి 30 వరకు నిర్వహిస్తున్న నా భూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమాన్ని రెండవ రోజు వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచులతో కలిసి నిమ్మనపల్లి, కొండయ్యగారి పల్లి, ముష్టూరు పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఒ రమేష్, ఇఒపిఆర్‌డి చలపతిరావు, సర్పంచులు చంద్రాయుడు, వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శిలు వెంకటరమణారెడ్డి, మంజునాథ్, లోకేశ్వరి, రాజేష్, వైసీపీ నాయకులు శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మౌలాలి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొ న్నారు. **వీరబల్లి :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నాభూమి..నాదేశం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వన్, ఎన్ఎస్-ఎస్ టు, వారు వాలంటీర్లచే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎందరో మహానుబావులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన చరిత్ర ప్రస్తుత తరానికి తెలియజేసేందుకు భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు భాస్కర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు. **కలికిరి :** ఆజాదీ క అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలో నాభూమి..నాదేశం కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులను, దేశ సైని కులను గౌరవించడం మన ప్రధాన బాధ్యత అని వారు దేశానికి చేసే సేవలు వెలకట్ట లేనివని కొనియాడారు. **కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యం..** కృషి విజ్ఞాన కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జీఎస్ పాండురంగ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంటుందని, ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తూ దేశ సమైక్యతకు, సమగ్రతకు తోడ్పడాలని సూచించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ నిర్వహించారు. నర్సరీలో పెంచుతున్న మామిడి, మునగ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ గురించి, మామిడిలో అంటూ కట్టే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

వైసిపి ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అందుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం వెంగంవారిపల్లి పంచా యతీలోని సైదాపేట, చిన్నల్లవారిపల్లి గ్రామాలలో సర్పంచ్ శ్రీవాణి నవీన్, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్.ఐ.రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటిలోని కుటుంబా పలకరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల అమలపై ఆరా తీశారు. ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని నేరుగా ఆయన చదివి వినిపించి, లబ్ధి వివరాల్లో కలిగిన బుక్ లెట్ ను వారికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నాలుగేళ్ల పాలనలో ప్రతి కుటుంబం వివిధ సంక్షేమ పథకాల ద్వారా లక్ష రూపాయల నుంచి ఆరు లక్షల రూపాయల వరకు లబ్ధి పొందిందని అన్నారు. గ్రామంలోనే సచివాలయ వ్యవస్థ, వాలంటీరు వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులను జల్లెడ వేసి గుర్తించి, ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా నేరుగా సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తు న్నామని అన్నారు. సిఎం జగన్‌నుమరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రారాయుడు, మహదేవరెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, వైసిపి నాయకులు మహమ్మద్ రఫీ, షాముద్దీన్, నరేంద్రరెడ్డి, శశిధర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, హేమంత్, హెూటల్ రఫీ, మహేష్, దూకుడు వెంకటరమణ, తహసిల్దార్ సి ఆర్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, మండల సర్వేయర్ మురళినాయక్, డిటి సిరాజుద్దీన్, ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

రాజంపేట అర్బన్ : భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని వెంకటరాజంపేట గ్రామస్తులు కోరారు. ఊటుకూరు గ్రామపంచాయతీలోని వెంకట రాజంపేట గ్రామంలో గత 50 సంవ త్సరాలుగా గ్రామ అవసరాలకు కేటాయించిన భూమిని కొందరు కబ్జా దారులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కబ్జా చేసి పత్రాల తో పాటు పాస్ బుక్కులు కూడా పొందారని గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వెంకటరాజంపేట గ్రామస్థులు పూల వరదయ్య, ఉద్దండం శీను, గణపతి భాస్కర్, కొమ్మినేని శివ, శశిధర్, ప్రశాంత్, జవ్వాజి శ్రీనివాసులు, పూల హరి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

రాయచోటి టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో నాగ దస్తగిరి వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె నాగేశ్వరి ఆర్థిక సౌజన్యంతో గురువారం భవిత కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎవరిదైనా కార్యక్రమాలు ఉంటే ప్రజలకు ఉపయోగపడే సేవా కార్య క్రమాలు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వి.హరీష్ చంద్ర, వినోద్‌కుమార్ నాయక్, షేక్ జాకీం బాషా, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల అభ్యున్నతే లక్ష్యం

రాజంపేట అర్బన్ : ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్ల అసోసియేషన్ అధ్యక్షులు డి.వి సత్యనారాయణ తెలిపారు. ఎలక్ట్రీషియన్ల సంక్షేమం కోసం చేపట్టిన సమగ్ర సర్వే యాత్ర-2 లో భాగంగా బుధవారం రాత్రి రాజంపేట పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణమండపంలో ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రయివేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు పరికరాల కొనుగోలు కోసం రూ.2 లక్షలు సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.అస్లాం, ప్రధాన కార్యదర్శి ఎం.తరుణి కుమార్, కోశాధికారి ప్రసాద్, రాజంపేట శ్రీ అన్నమయ్య ప్రయివేట్ వర్కర్స్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు కే.వి.కే.ఎస్ వర్మ పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ

నిమ్మనపల్లి : మండల పరిధిలోని వెంగంవారి పల్లి పంచాయతీ బాలినా యనపల్లిలో బస్సు షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా గురువారం స్థానిక సర్పంచు జి.శ్రీవాణి నవీన్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల వైసిపి నాయకులతో కలసి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి పూజ అనంతరం భారీ కేక్ కట్ ను చేసి సంబరాలు చేసుకున్నారు. తమ సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పం దించి పరిష్కరించడం పై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలినాయనపల్లిలో ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అక్రమ నిర్మాణాలపై ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించి విద్యార్థులకు, రైతులకు, ప్రయాణికులకు అణువుగా ఆ స్థలంలో బస్సు షెల్టర్ నిర్మించాలని వారు కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, సర్పంచు జి.శ్రీవాణి నవీన్, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, మండల వైసిపి ఇన్చార్జ్ ఆర్.ఐ రమణారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, శ్రీనివాసులుశెట్టి, వెంకటరమణ, మహేష్, తహశీల్దార్ సి.ఆర్.మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, ఎంఇఒ పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

విద్యార్థుల క్రమశిక్షణతో చదవాలని ఎంఇఒ నాగ సుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని బేల్దారివారిపల్లె యూపీ పాఠశాలలో మదనపల్లెలో వ్యాపారి గార్ల గోపాలకృష్ణ (శాంతారాం), జయశ్రీ దంపతులు విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ చేయించారు. గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లు రబ్బర్లు పూర్తిస్థాయిలో 1-7 తరగతి వరకు విద్యార్థులకు అందరికీ పంపిణీ చేశారు. దాతల దాతృత్వాన్ని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో కన్యమడుగు హెచ్ఎం మదన్మోహన్, రిటైర్డ్ హెచ్ఎంఈవి ప్రసాద్, రిటైర్డ్ ఎస్‌సిజి బ్యాంక్ మేనేజర్ హరినాథ్‌శర్మ, ప్రజాశక్తి చంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎఎస్ఒ నాగార్జున

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం పంటకోత ప్రయోగాలపై రైతు భరోసా కేంద్ర సిబ్బందికి ఎఎస్ఒ నాగార్జున, వ్యవసాయాధికారి నాగమణి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన సర్వే ఎంత దిగుబడి వస్తుందో అంచనా వేయాలన్నారు. పంటల సాగు, ఏఏ పంటలకు ప్రయోగాలు నిర్వహించాలి, రైతులు వివరాలను ప్రభుత్వ యాప్స్ నమోదుచేసే విధానం, ఇన్సూరెన్స్, స్థూల దేశీయోత్పత్తి రంగాలకు వ్యవసాయ రంగం ప్రాముఖ్యత ప్రతిబింబించే విధానం, వీటన్నింటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.

10వ వార్డుకు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని సంఘంవాండ్లపల్లి పంచాయతీ, గ్రంధెవాండ్లపల్లికు చెందిన కోటగుంట సరోజమ్మ 10వ వార్డు మెంబర్ కోసం నామినేషన్ దాఖలు చేసింది. గత సర్పంచ్ ఎన్నికలలో వార్డు మెంబర్‌గా పోటీ చేసి గెలుపొందిన కోటగుంట వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఆయన స్థానంలో వార్డు మెంబర్‌గా తిరిగి నియమించుటకు జిల్లా ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. గురువారం ఆయన భార్య కోటగుంట సరోజమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణయ్యకు అందిం చారు. కార్యక్రమంలో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, రవి, సర్పంచులు స్వామి, నాగిరెడ్డి, పెద్దివీడు సొసైటీ అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, స్థానిక, సుబ్బరామరాజు, శ్రీరాములురెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

అధ్యాపకులకు ఐఎస్‌ఒపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు ఐఎస్ఒ సర్టిఫికేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగంకు చెందిన లీడ్ ఆడిటర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ఒ ధృవీకరణ ఒక వ్యాపారానికి అనేక విధాలుగా సహాయపడుతుందని, ఏ వ్యాపారానికైనా వర్తి స్తుందని అన్నారు. ఐఎస్ఒ ఒక సంస్థ నాణ్యత, భద్రత, సామర్థ్యం పనితీరును నిర్ధారించడానికి, నియమాలు, మార్గదర్శకాల సమితిని నిర్దేశిండానికి ఒక మంచి మార్గమని అన్నారు. ఐఎస్ఒ సర్టిఫికేషన్‌లో అనేక సర్టిఫికేషన్‌లు ఉన్నాయని, ఒక్కొక్క సంస్థకు ఒక్కొక సర్టిఫికేషన్ ఇస్తారని ఆయన అన్నారు. గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడేటప్పుడు నాణ్యత, భద్రత, సామర్థ్యం మొదలైనవి బ్యాలె న్స్‌లు ఉండటం అవసరం అని, ఒక సంస్థలో వీటిని నిర్వహించకపోతే, పరిశ్ర మలలో స్థిరత్వం, నాణ్యత ప్రభావితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటా యని అన్నారు. వీటిని నివారించడానికి దేశవ్యాప్తంగా పరిశ్రమ ప్రమాణాలను పాటిం చడానికి కొన్ని అంతర్జాతీయ ప్రమాణాలు ప్రతి సంస్థకు అవసరం అన్నారు. అటువంటి ప్రపంచ ప్రమాణాల సమితి ఇఐఎస్ఒ అని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ తమ కళాశాలకు2008 నుంచి కూడా ఇఐఎస్ఒ సర్టిఫికెషేన్ ఉందని మొదట ఐఎస్ఒ 9001:2008 తరువాత 9001:2015 సర్టిఫికెట్స్ పొందామని అన్నారు. అధ్యాపకులు ఈ-సర్టిఫికేషన్, ఆడిటింగ్‌పై అవగహన పెంచుకోవాలన్నారు. కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శంకరంబాడి జయంతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మా తెలుగు తల్లి గీత రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని గండబోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకరంబాడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి తిరుపతిలో జన్మించారని, మదనపల్లెలోని బిటి కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివారన్నారు. అలాగే ఆయన పలు శతకాలు, నాటకాలు, బుర్రకథలు వ్రాశారని, రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన గీతాంజలిని తెలుగులోకి అనువదించాడన్నారు. 1940-50 మధ్య కాలంలో చిత్ర రంగంలో గేయ, సంభాషణల రచయితగా నటుడిగా, గాయకునిగా పని చేశారన్నారు. శంకరంబాడి రాసిన మా తెలుగు తల్లి గీతం 1975న తెలుగు ప్రపంచ మహాసభల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతంగా ఎంపికైందన్నారు. ఇటీవలే రాష్ట్ర గీతం రచించి 80 ఏళ్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రెడ్డిమోహన్, ఉపాధ్యాయులు మురళి, శ్రీకాంత్, సోమశేఖర్, ఉషారాణి, సిలార్‌బి, సిరాజున్నీసా, కిషోర్, రూప, విద్యార్థులు, పాల్గొన్నారు.

పోస్టాఫీసులో రూ.25కే జాతీయ జెండా

వాల్మీకిపురం : పంద్రాగస్టును పురస్కరించుకొని వాల్మీకిపురం పోస్టాఫీసులో హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమంలో భాగంగా రూ.25కే జాతీయ జెండాను అందిస్తున్నట్లు పోస్టుమాస్టర్ నిరంజన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాలను పోస్టాఫీసులో వినియోగదారులకు అందుబాటులో ఉంచామని, విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యం, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో చిన్నారి దుర్మరణం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



ప్రమాదంలో మృతిచెందిన ఆద్య

జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలో విషాదం చోటుచేసు కుంది. పట్టణంలోని మసాపేట బిడ్జి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీసాయి పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆద్య(6) మృతి చెంది ంది. పోలీసుల వివరాల మేరకు.. శ్రీ సాయిస్కూల్‌లో చదువుతున్న ఆద్య, సోదరుడు అక్కిరానం ద్ను తన తండ్రి స్కూల్ వదిలిన అనంతరం స్కూటీలో ఇంటికి తీసుకొస్తుండగా మండ వయ్య నది బ్రిడ్జి వద్ద స్కూటిని ఆటోఢీ కొట్టిందన్నారు. కింద పడిన ఆద్య పై వెనక నుంచి వస్తున్న స్కూల్‌బస్సు మీదకు ఎక్కడంతో ఆద్య అక్కడికక్కడే మృతి చెందాగా తండ్రి, సోదరుడు ఇద్దరికీ గాయాలయ్యాయని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు చిన్నారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరించారని. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో వలస కూలీ మృతి

ప్రజాశక్తి-రామసముద్రం

బ్రతుకు దెరువు కోసం ఒరిస్సా నుంచి వచ్చి మండలంలోని క్వారీలో పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. రామసముద్రం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు..మండలంలోని ఎలవనెల్లూరు పంచాయతి పైగడ్డ గ్రామానికి సమీపంలోని ప్రకాష్ రెడ్డికి చెందిన ఆర్.ఆర్ క్వారీలో ఒడిస్సా నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చిన కూలీ ప్రదీప నాయక్, తన తోటి కూలీలతో పాటు సోమవారం క్వారీలో పని చేస్తూ ఉండగా సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇటాచి వీల్ మార్చు తుండగా టిప్పర్ లారీ డ్రైవర్ మునినారాయణ నిర్లక్ష్యంగా, ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా రివర్స్ వస్తూ ఇటాచి వాహనాన్ని ఢీ కొనడంతో అక్కడ ఉన్నటువంటి ఇనుపరాడ్డు ప్రదీప్ నాయక్ కడుపులోకి దూసుకెళ్లడంతో ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తీసుకెళు తుండగా మార్గమద్యలో మృతి చెందాడని తెలిరు. మృతుడి తమ్ముడు ప్రదీప్‌నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.